సుద్దపూస మాటలొద్దు

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ అవినితిపై బీజేపీ వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఆ రెండు పార్టీలు చికటి మిత్రులని విమర్శించారు. కాళేశ్వరంపై సభలో చర్చకు రాకుండా నల్లగొండలో మీటింగ్ పెట్టడాన్ని ఖండించారు. సమస్యలపై చర్చించకుండా పార్లమెంట్ ఎన్నికల కోసం ఓట్లడుక్కోవడానికి ఆయన వెళ్లారని ఆరోపించారు. కాళేశ్వరం అవకతవకలపై బీఆర్ఎస్ పార్టీ వైఖరి చెప్పాలని డిమాండ్ చేశారు. కుర్చి వెతుక్కుంటూ నల్లగొండకు వెళ్లటం సిగ్గు చేటని అన్నారు. మేడిగడ్డ ఏ క్షణమైనా కుప్పకూలే ప్రమాదముందంటూ విజిలెన్స్, రిపోర్టు చెబుతుందనీ, అన్ని పాపాలకు కేసీఆర్ కారణమని విమర్శించారు. మంగళవారం శాసనసభ సమావేశాల వాయిదా అనంతరం సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ప్రత్యేక బస్సుల్లో మేడిగడ్డ బ్యారేజీని సందర్శించారు. సీపీఐ, ఎంఐఎం, ఎమ్మెల్యేలు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కె.నర్సిరెడ్డి ఇతరులు సైతం అక్కడికి సీఎంతో పాటు వెళ్లారు. ప్రభుత్వం ఆహ్వానించినప్పటికి బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మేడిగడ్డను ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి కలియ తిరిగారు. బ్యారేజీకి సంబంధించి కుంగుబాటుకు గురయిన అన్ని పిల్లర్లు, స్పిల్‌వేలను పరిశీలించారు. అధికారులతో సందేహాలను నివృత్తి చేసుకున్నారు. బ్యారేజీపైనే కాకుండా కిందకూడా పరిస్థితిని అవగాహన చేసుకున్నారు. తీవ్రంగా దెబ్బతిన్న 19,20,21,22, పిల్లర్లను ఆసాంతం ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, మీడియాతో కలిపి అదే అంశంపై రెండు గంటల పాటు సమీక్ష నిర్వహించారు. ఇందులో సాగునీటి శాఖ ఇంజినీర్లు, మేడిగడ్డకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అధికారులు చెబుతున్న సందర్భంగా సీఎం మధ్యలో జోక్యం చేసుకుని అనేక విషయాలపై, వివరణ కోసం ప్రశ్నించారు. అలాగే విజిలెన్స్ డైరెక్టర్ జనరల్ రాజీవ్ రతన్ సైతం తన విచారణ నివేదికను పవర్ పాయింట్ రూపంలో చెప్పారు. సీఎం, మంత్రులు, అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. అనంతరం సీఎం మాట్లాడుతూ నిర్మాణంలో నాణ్యతాలోపం ఉందని డ్యాం సేఫ్టీ అథారిటీ చెప్పినప్పటికీ, సమస్యను సరిదిద్దకుండా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ప్రాజెక్ట్ నిర్వహణకు ఏటా విద్యుత్ బిల్లులు రూ.10,500 కోట్లు ఇతర నిర్వహణ ఖర్చులు కలిపి ఏటా దాదాపు రూ. 25 వేల కోట్లు చెల్లించే పరిస్థితి ఏర్పడిందని ఆందోళనల వ్యక్తం చేశారు. సాంకేతిక నిపుణులతో చర్చించిన తర్వాత మేడిగడ్డ పునర్నిర్మాణంపై మా నిర్ణయం చెబుతామన్నారు. అక్రమాలకు బాధ్యులపై విచారణ కొనసాగుతోందనీ, అవసరమైతే రెవెన్యూ యాక్ట్‌తో సొమ్ము రికవరీ చేస్తామని అన్నారు.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎంచేయాలో సలహలు సూచలను ఇవ్వాలని కోరారు. తెలంగాణ కోసం చావు నోట్లో తల పెట్టిన ఆయన మేడిగడ్డపై సుద్దపూస లెక్కలు మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఇప్పటి వరకు రూ. లక్ష కోట్లు ఖర్చు పెటారనీ, కొత్త ఆయకట్టు సృష్టించింది మాత్రం 90 వేల ఎకరాలేనని వివరించారు. కానీ కేసీఆర్ మాత్రం కోటి ఎకరాలకు నీరిచ్చామంటూ పచ్చి అబద్దాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాలు విరిగిన కేసీఆర్ కూత వేటు దూరంలో ఉన్న అసెంబ్లీకి రాకుండా నల్లగొండకు ఎలా వెళ్లారని ప్రశ్నించారు. ప్రజలకు అవగాహన లేదని ఆనుకుంటున్నారనీ, కానీ వాళ్లుగమనిస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ అవినీతికి దోపిడికి మేడిగడ్డ బలైందని విమర్శించారు. అసెంబ్లీలో పెట్టిన తీర్మాణం సరిగ్గా లేదని మామ అళ్లుండ్లు బయట చెప్పడం కాదనీ, సభకు వచ్చి తీర్మానాన్ని సవరించాలని సూచించారు.

ఢిల్లీకి అఖిల పక్షాన్ని తీసుకెళ్లాలని అడుగుతున్నారనీ, ముందు ప్రజలు ఎన్నుకున్న సభకు వచ్చి మాట్లాడాలని సూచించారు. ఎన్నికల ముందే నీ సంగతి ప్రజలకు తెలిసుంటే ప్రతిపక్ష హోదాకూడా వచ్చుండేది కాదని వ్యాఖ్యానించారు. సీపీఐ శాసన సభ పక్షనేత కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ పగుళ్లను.. తెలంగాణ ప్రజల గుండెల పగుళ్లని వ్యాఖ్యానించారు. దేశంలోనే కాళేశ్వరం పెద్ద కుంభకోణమని విమర్శించారు. మేడిగడ్డతో పాటు సుందిళ్ల, అన్నారం బ్యారేజీలకు ప్రమాదం పొంచి ఉన్నదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి తతెత్తడానికి కాళేశ్వరం అవినీతేనని గుర్తు చేశారు. అవినీతీలో భాగస్వాములైనవారందరిని జైలులో పెట్టడంతో పాటు దుర్వినియోగమైన నిధులను రాబట్టాలని డిమాండ్ చేశారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం అవినీతీని వెలికి తీయడానికి ఎంత దూరమైనా పోతామని హెచ్చరించారు. అంచాలనాలను తక్కువగా రూపొందించి తర్వాత భారీగా పెంచుకున్నారని అధికారిక నివేదికలు స్పష్టం చేస్తున్నాయని అన్నారు.

కేజీబీవీ కాంట్రాక్టు ఉద్యోగులకు టైంస్కేల్?

(మొదటి పేజీ తరువాయి)

230లో పదో తరగతి పరకు విద్యార్థినిలు చదువుతున్నారు. 2014లో కేవలం 391 కేజీబీవీలుండేవి. 2017-18లో కొత్తగా 84 కేజీబీవీలను ప్రభుత్వం మంజూరుచేసింది. దీంతో రాష్ట్రంలో వాటి సంఖ్య 475కి చేరింది. ఇటీవల మరో 20 కేజీబీవీలను ప్రభుత్వం మంజూరు చేయడంతో వాటి సంఖ్య 495కు చేరింది. వాటిలో సుమారు 1.50 లక్షల మంది విద్యార్థినిలు విద్యనభ్యసిస్తున్నారు. కేజీబీవీల్లో స్పెషల్ ఆఫీసర్లు (ఎస్ఓ), పీజీసీఆర్టీ, సీఆర్టీలు, పీఈటీలు, ఏఎన్ఎం, అకౌంటెంట్లు పనిచేస్తున్నారు. ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్లకు రూ.32,500, పీజీసీఆర్టీలకు రూ.29,900, సీఆర్టీలకు రూ.26,000, పీఈటీలకు రూ.15,600, అకౌంటెంట్లకు రూ.14,300, ఏఎన్ఎంలకు రూ.14,300 వేతనం ఇస్తున్నారు. వారికి మినిమం టైంస్కేల్‌ను వర్తింపచేస్తే వేతనాలు పెరుగుతాయి. సమాన పనికి సమాన వేతనమివ్వాలనీ, ఎస్ఓను ప్రిన్సిపాల్‌గా, పీజీసీఆర్టీలను జేఎల్స్‌గా, సీఆర్టీలను స్కూల్ అసిస్టెంట్లుగా, పీఈటీలను పీడీలుగా గుర్తించి ఆ పోస్టుకు ఇస్తున్న బేసిక్‌పేను మినిమం టైంస్కేల్‌గా చెల్లించాలని పలు ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్న విషయం తెలిసిందే. దీన్ని పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాల్సిందే.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ ఫాలో కావాలి

- నిబంధనలు పాటించకపోవడంతో ప్రమాదాలు : హైదరాబాద్ సీపీ కె.శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ చరిత్రాత్మక నగరం.. నాలుగువందల ఏండ్ల చరిత్ర ఉన్న మహానగరంలో లక్షలాది వాహనాలు రోడ్లపైకి వస్తుంటాయి.. ట్రాఫిక్ నియంత్రణలో ఉండాలంటే వాహనదారులందరూ సహకరించాలి.. అప్పుడే అది సాధ్యమవుతుందని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతామాసోత్సవాల్లో భాగంగా మంగళవారం హైదరాబాద్ గుడిమల్కాపూర్‌లోని కింగ్ ప్యాలెస్‌లో ఆటో డ్రైవర్లు, వాకర్స్‌కు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు జె.సిద్ధు(డీజే టిల్లు), నగర సీపీ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. అందరికీ ఎమర్జెన్సీ ఉంటుందని, అందరూ తొందరగా వెళ్లాలనుకుంటే వీలు కాదని, ముందుగా బయల్దేరిన వారే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకుంటారని తెలిపారు. చాలామంది అడ్డదిడ్డంగా వాహనాలు నడిపిస్తున్నారని, అందులో అధిక సంఖ్యలో యువత ఉంటోందన్నారు. ప్రమాదాలు జరిగిన సమయంలో అమాయకులు ప్రాణం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నిబంధనలపై పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు. నగరంలో ట్రాఫిక్ కంట్రోల్ చెయ్యాల్సిన బాధ్యత సిటీ పోలీసులపై ఉందని, దానికి మీ వంతు సహాయ సహకారాలుంటేనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడిపితేనే ట్రాఫిక్ కంట్రోల్‌లో ఉంటుందన్నారు.

అదనపు సీపీ (ట్రాఫిక్) విశ్వప్రసాద్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. నో పార్కింగ్, రోడ్డుపై వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల అధిక సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రహదారి భద్రతా నియమాలు పాటించని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ రోజు నేను జీవించి ఉన్నానంటే ఆ హెల్మెట్ కారణం: డీజే టిల్లూ

ఈ రోజు తాను జీవించి ఉన్నానంటే ఆ హెల్మెట్ కారణమని సీనీ నటుడు సిద్ధూ (డీజే టిల్లూ) తెలిపారు. 'నేను ఇంజినీరింగ్ చదువుకునే రోజుల్లో పరీక్ష రాసి కీసరగుట్ట నుంచి ఈసీఐఎల్‌కు బైక్‌పై వస్తున్నాం.. నాతోపాటు మా కాలేజీ వాళ్లూ వస్తున్నారు. అయితే వెనుక నుంచి స్పీడ్‌గా వచ్చి నా బైక్‌ను ఓవర్‌టేక్ చేసే సమయంలో మా రెండు వాహనాల హ్యాండిల్స్ తగలడంతో మేము పడిపోయాం.

ఆ సమయంలో నా హెల్మెట్ కొంచెం విరిగిపోయింది, కానీ అదే నన్ను కాపాడింది. కొంచెం పగిలిన ఆ హెల్మెట్‌ను చూస్తే భయం వేసింది. ఆ హెల్మెటే నా తలలా ఊహించుకున్నాను. మరోసారి రాజమండ్రి నుంచి ముగ్గురం కలిసి 120స్పీడ్‌లో కారులో వస్తుండగా ఎదురుగా బైక్ రావడంతో దాన్ని తప్పించబోయి బ్రేక్ కొట్టడంతో కారు బోల్తాకొట్టింది. కానీ మేము సీటు బెల్టు పెట్టుకోవడంతో చిన్న గీత పడకుండా బయటపడ్డాం. ప్రభుత్వం ట్రాఫిక్ రూల్స్ పెట్టేది మన కోసమే.. మన సేఫ్టీతోపాటు అవతలి వారి రక్షణ కూడా అని గుర్తుంచుకోవాలి' అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర ట్రాఫిక్-1 డీసీపీ ఎల్.సుబ్బారాయుడు, ట్రాఫిక్-2 డీసీపీ ఎన్.అశోక్‌కుమార్, సికింద్రాబాద్‌లోని రోటరీక్లబ్ గవర్నర్ డాక్టర్ బి.శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

COUNTRY CLUB HOSPITALITY & HOLIDAYS LIMITED

CIN: L70102TG1991PLC012714
Regd. Office: 'Amrutha Castle', 5-9-16, Saifabad, Opp: Secretariat, Hyderabad – 500063"
Tel: 040-66848888, Fax: 040-66360609 E-mail: contact@countryclubmail.com,
Website: www.countryclubindia.net

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ: లక్షల్లో)

వివరాలు	స్టాండ్‌అలోన్			కన్సాలిడేటెడ్		
	ముగిసిన త్రైమాసికం		ముగిసిన సం।నికి	ముగిసిన సంవత్సరం		
	31-12-2023	31-12-2022	31-03-2023	31-12-2023	31-12-2022	31-03-2023
(ఎ) నికర అమ్మకాలు/ ఆపరేషన్ల నుండి ఆదాయం	1,452.85	1,599.00	12,273.43	1,452.85	1,599.00	13,596.09
వడ్డీ & మినహాయింపు ఐటంలకు ముందు లాభం	(220.16)	(297.80)	(13,654.64)	(208.91)	(299.37)	2,111.34
పన్నుకు ముందు సాధారణ కార్యక్రమాల నుండి లాభం(+)/ నష్టం(-)	(297.17)	(537.83)	(14,494.96)	(285.92)	(539.40)	1,271.02
పన్ను తరువాత సాధారణ కార్యక్రమాల నుండి నికర లాభం(+)/ నష్టం(-)	(341.36)	(592.84)	(14,674.42)	(330.11)	(594.41)	1,264.57
చెల్లించిన ఈక్విటి వాటా మూలధనం	3,269.30	3,269.30	3,269.30	3,269.30	3,269.30	3,269.30
వాటా ఒక్కింటికి ముఖ విలువ (రూ.2/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)						
వాటా ఒక్కింటికి రాబడి (ఇపిఎస్)						
ఎ) కాలవ్యవధి కొరకు, సంవత్సరం నుండి తేది కొరకు మరియు గత సంవత్సరం కొరకు అసాధారణ ఐటంలకు ముందు						
బేసిక్:	(0.21)	(0.25)	(8.98)	(0.20)	0.25	0.77
డైల్యూటెడ్:	(0.21)	(0.25)	(8.98)	(0.20)	0.25	0.77

గమనికలు:

సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజిలతో దాఖలుచేసిన స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల సారాంశం పై విధంగా ఉన్నాయి. త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజి వెబ్‌సైట్: (www.bseindia.com & nseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్: (www.countryclubindia.net) నందు అందుబాటులో ఉంటాయి.

For **COUNTRY CLUB HOSPITALITY & HOLIDAYS LIMITED**
Sd/-
Y. Varun Reddy
Vice Chairman, JMD & COO
DIN: 01905757

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13-02-2024

POWER MECH PROJECTS LIMITED

Registered & Corporate Office: Plot No.77, Jubilee Enclave, Madhapur, Hyderabad - 500081, Telangana.
Phone: 040-30444418, CIN: L74140TG1999PLC032156, Email - cs@powermech.net, Website: www.powermechprojects.com

31, డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలపరిమితికి సంబంధించి స్టాండ్‌అలోన్ & కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.మిలియన్స్‌లో)

క్ర.సం.	వివరాలు	స్టాండ్‌అలోన్						కన్సాలిడేటెడ్					
		ముగిసిన త్రైమాసికం 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.12.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన 9నెలలు 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన 9నెలలు 31.12.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన త్రైమాసికం 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.12.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన 9నెలలు 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన 9నెలలు 31.12.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	10,711.53	9,147.96	8,936.79	28,314.36	23,741.09	35,320.86	11,074.98	9,324.91	9,091.06	29,051.19	24,270.84	36,011.88
2	కాలవ్యవధిలో నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	1,033.08	803.65	700.33	2,552.42	1,806.11	2,818.58	1,053.35	802.69	694.76	2,602.28	1,802.27	2,799.81
3	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	1,033.08	803.65	700.33	2,552.42	1,806.11	2,818.58	1,053.35	802.69	694.76	2,602.28	1,802.27	2,799.81
4	పన్ను తర్వాత కాలవ్యవధిలో నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తర్వాత) (కన్సాలిడేషన్ విషయంలో పేరెంట్ యొక్క ఈక్విటీ హోల్డర్స్‌కు అట్రిబ్యూటబుల్)	603.83	513.54	512.83	1,595.88	1,332.22	2,092.96	620.47	512.72	506.12	1,642.82	1,327.44	2,073.23
5	కాలవ్యవధిలో పూర్తి ఆదాయం (కాలవ్యవధిలో (పన్ను తర్వాత) సమగ్ర లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) (కన్సాడేషన్ విషయంలో పేరెంట్ యొక్క ఈక్విటీ హోల్డర్స్‌కు అట్రిబ్యూటబుల్)	605.88	515.55	515.98	1,601.93	1,341.66	2,100.71	559.22	475.85	509.94	1,514.91	1,347.73	2,075.36
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం	158.08	149.06	149.06	158.08	149.06	149.06	158.08	149.06	149.06	158.08	149.06	149.06
7	ఇతర ఈక్విటీ						12,115.51						12,605.70
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (వార్షికం కానిది) బేసిక్	38.75	34.45	34.43	105.43	90.19	141.38	39.48	34.40	33.99	108.20	90.66	141.26
	డైల్యూటెడ్	38.75	34.45	34.43	105.43	90.19	141.38	39.48	34.40	33.99	108.20	90.66	141.26

ముఖ్యాంశాలు:

1) పైన పేర్కొన్న ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు 31,డిసెంబర్,2023 తేదీన నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. సవరించినట్లుగా సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 (ప్రకారం ఈ ఫలితాలు ఉన్నాయి. త్రైమాసిక ఫలితాల యొక్క ఫుల్ ఫార్మెట్ స్టాక్ ఎక్ఛేంజి యొక్క వెబ్‌సైట్స్: (www.bseindia.com & www.nseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: (www.powermechprojects.com)పై కూడా అందుబాటులో ఉంటాయి.

వీరి కొరకు తరపున
POWER MECH PROJECTS LIMITED
సం/-
ఎస్. కిషోర్ బాబు
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
DIN : 00971313

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13-02-2024

Ramky Infrastructure Limited

CIN: L74210TG1994PLC017356
Regd. Office: 15th Floor, Ramky Grandiose, Sy. 136/2 & 4, Gachibowli, Hyderabad - 500032 **Ph:** 040 - 23015000 **Fax:** 040-23015100; **website:** www.ramkyinfrastructure.com; **E-mail:** secr@ramky.com

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (పూర్తి మొత్తాలు రూ.మిలియన్లలో షేర్ డేటా మినహా)

క్ర.సం.	వివరాలు	స్టాండ్‌అలోన్						కన్సాలిడేటెడ్					
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన అర్ధ సం।నికి		ముగిసిన సం।నికి	ముగిసిన త్రైమాసికం			ముగిసిన అర్ధ సం।నికి		ముగిసిన సం।నికి
		31.12.2023	30.09.2023	31.12.2022	31.12.2023	31.12.2022	31.03.2023	31.12.2023	30.09.2023	31.12.2022	31.12.2023	31.12.2022	31.03.2023
		ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి
1	పూర్తి ఆదాయం	4,396.74	5,637.15	4,201.41	15,571.44	11,172.49	15,712.68	4,803.74	6,224.51	4,685.82	16,970.35	12,655.67	18,665.60
2	కాలవ్యవధి కొరకు నికర లాభం (పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	696.19	1,584.82	875.28	3,696.55	2,235.73	3,010.58	593.46	1,635.84	340.48	3,660.21	752.74	947.72
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల ఐటంల తరువాత)	696.19	1,584.82	875.28	3,696.55	2,235.73	3,010.58	593.46	1,635.84	340.48	3,660.21	752.74	13,891.74
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల ఐటంల తరువాత)	478.76	1,214.94	669.44	2,757.74	1,662.54	2,144.70	376.55	1,206.20	111.96	2,635.72	748.33	11,526.35
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	470.70	1,212.69	668.64	2,750.96	1,658.09	2,139.46	368.49	1,203.92	111.16	2,628.66	743.87	11,520.72
6	ఈక్విటీ వాటా మూలధనం	691.98	691.98	691.98	691.98	691.98	691.98	691.98	691.98	691.98	691.98	691.98	691.98
7	ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపించినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)						8,306.77						13,424.82
8	వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ రూ.10/-ల చొప్పున) (కొనసాతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)												
	1. బేసిక్: (రూ)	6.92	17.56	9.67	39.85	24.03	30.99	5.27	16.28	0.98	36.19	9.17	164.83
	2. డైల్యూటెడ్: (రూ)	6.92	17.56	9.67	39.85	24.03	30.99	5.27	16.28	0.98	36.19	9.17	164.83
		వార్షికం కానిది						వార్షికం కానిది					

గమనికలు:

1) పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 12 ఫిబ్రవరి, 2024నన నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.

2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీతో దాఖలుచేయబడిన ముగిసిన 31.12.2023తో త్రైమాసిక మరియు తొమ్మిది నెలలకు ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మెట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజిల వెబ్‌సైట్ పేర్లు అనగా బిఎస్ఇ లిమిటెడ్, (www.bseindia.com) మరియు నేషనల్ స్టాక్ ఎక్ఛేంజీ ఆఫ్ ఇండియా లిమిటెడ్: (www.nseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్: www.ramkyinfrastructure.com పై అందుబాటులో ఉన్నాయి.

For **Ramky Infrastructure Limited**
సం/-
పై ఆర్ నాగరాజా
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00009810

ప్రదేశం: హైదరాబాద్
తేది: 12-02-2024

AION-TECH SOLUTIONS LIMITED

(Formerly Known as Goldstone Technologies Limited) CIN : L72200TG1994PLC017211 Email Id : corporate@aiontech.ai
My Home Hub, Block No.1, 9th Floor, Hitech City, Madhapur, Hyderabad, Telangana - 500081, Ph. No +91-92811 19436, Fax +91-040-66284900

క్ర.సం.	31-12-2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం / వివరాలు	స్టాండ్‌అలోన్ (పూర్తి మొత్తం భారతీయ రూపాయలు మిలియన్స్‌లో)						కన్సాలిడేటెడ్ (పూర్తి మొత్తం భారతీయ రూపాయలు మిలియన్స్‌లో)					
		ముగిసిన త్రైమాసికం 31.12.2023	ముగిసిన త్రైమాసికం 30.09.2023	ముగిసిన త్రైమాసికం 31.12.2022	సంవత్సరం నుండి తేది 31.12.2023	సంవత్సరం నుండి తేది 31.12.2022	ముగిసిన సంవత్సరం 31.03.2023	ముగిసిన త్రైమాసికం 31.12.2023	ముగిసిన త్రైమాసికం 30.09.2023	ముగిసిన త్రైమాసికం 31.12.2022	సంవత్సరం నుండి తేది 31.12.2023	సంవత్సరం నుండి తేది 31.12.2022	ముగిసిన సంవత్సరం 31.03.2023
		(Un-Audited)	(Un-Audited)	(Un-Audited)	(Un-Audited)	(Un-Audited)	(Audited)	(Un-Audited)	(Un-Audited)	(Un-Audited)	(Un-Audited)	(Un-Audited)	(Audited)
1	ఆపరేషన్‌ల నుండి పూర్తి ఆదాయం (నికర)	232.59	199.99	208.35	570.65	546.16	748.60	262.84	249.69	274.52	700.61	665.72	929.61
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	16.86	2.15	15.12	21.98	37.33	38.09	(3.42)	(1.67)	10.37	(7.05)	22.53	16.30
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	16.86	2.15	15.12	21.98	37.33	38.09	(3.42)	(1.67)	10.37	(7.05)	22.53	16.30
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	11.09	1.89	9.88	14.68	26.59	26.49	(9.19)	(2.01)	5.13	(14.43)	11.71	4.56
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	11.37	2.17	10.21	15.52	27.58	27.62	(8.59)	(2.60)	7.35	(14.31)	23.76	15.81
6	ఈక్విటి వాటా మూలధనం	345.82	345.82	345.82	345.82	345.82	345.82	345.82	345.82	345.82	345.82	345.82	345.82
7	రిజ